# మరువరాని మహనీయులు

ఇప్పగుంట మల్లికార్జునరావు

అనువాదం

ములుగు రాజేశ్వరరావు

ఎమెస్కో

# విషయసూచిక


**తత్వవేత్తలు**

| | | |
|---|---|---|
| 1. | గౌతమ బుద్ధుడు | 11 |
| 2. | శ్రీరామకృష్ణ పరమహంస | 16 |
| 3. | శ్రీశారదాదేవి | 21 |
| 4. | స్వామి వివేకానంద | 26 |
| 5. | శ్రీరమణ మహర్షి | 31 |
| 6. | శ్రీ అరబిందో | 37 |
| 7. | స్వామి శివానంద | 43 |
| 8. | జిడ్డు కృష్ణమూర్తి | 48 |
| 9. | సత్యసాయిబాబా | 52 |

**రాజకీయనాయకులు**

| | | |
|---|---|---|
| 10. | మహాత్మా గాంధీ | 58 |
| 11. | జవహర్‌లాల్ నెహ్రూ | 64 |
| 12. | డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ | 69 |
| 13. | టంగుటూరి ప్రకాశం | 75 |
| 14. | లీ కువాన్ యు | 81 |

**శాస్త్రవేత్తలు**

| | | |
|---|---|---|
| 15. | ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ | 89 |
| 16. | ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ | 94 |

**ఇంజినీర్లు**

| | | |
|---|---|---|
| 17. | సర్ ఆర్థర్ కాటన్ | 98 |
| 18. | మోక్షగుండం విశ్వేశ్వరయ్య | 103 |

**సంఘసేవకులు**

| | | |
|---|---|---|
| 19. | డాక్టర్ ఆల్బర్ట్ షివిడ్జర్ | 108 |
| 20. | మదర్ థెరీసా | 113 |
| 21. | పండిత రమాబాయి సరస్వతి | 119 |



# గౌతమ బుద్ధుడు

బౌద్ధమత వ్యవస్థాపకుడు గౌతమ బుద్ధుడు లుంబినీవనంలో (ప్రస్తుత నేపాల్) క్రీ.పూ. 563లో జన్మించాడు. ఆయన తండ్రి శుద్ధోదనుడు క్షత్రియుల్లో శాక్యవంశానికి చెందిన రాజు. తల్లి మాయాదేవి. బుద్ధుడి అసలు పేరు సిద్ధార్థుడు. ఆయన చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. సవతి తల్లి ప్రజాపతి గౌతమి ఆయనను పెంచి పెద్ద చేసింది. ఆ కారణంగా గౌతముడయ్యాడు. 19 ఏళ్ళ యుక్తవయసులో ఆయనకు యశోధరతో వివాహమయింది. ఆ దంపతులకు ఒక కుమారుడు కలిగాడు. రాహులుడు అని నామకరణం చేసారు. గౌతముడు చిరుప్రాయంనుండీ సకలజీవులపట్ల ప్రేమ కలిగి ఉండేవాడు. వాటిని గురించి చింతన ఎక్కువగా ఉండేది. రాజకుమారుడిగా సిరిసంపదలు, వైభోగాలతో తులతూగుతున్నా అవేవీ ఆయనను ప్రభావితం చేయలేకపోయాయి.

ఒకరోజున కపిలవస్తు నగరంలో ఆయన తన రథసారథి చెన్నుడితో కలిసి వాహ్యాళికి బయల్దేరాడు. దారిలో ఒకపండు ముదుసలిని, ఒక వ్యాధిగ్రస్తుడిని, ఒక శవాన్ని, ఒక సాధువును చూసాడు. ఈ దృశ్యాలను చూసి రాకుమారుడు తీవ్రంగా కలత చెందడాన్ని గమనించిన చెన్నుడు రథాన్ని వెనక్కి తిప్పి రాజప్రాసాదానికి చేర్చాడు. భార్య యశోధర ఎదురువెళ్ళి సాదరంగా లోపలికి తీసుకెడుతూ దుఃఖచింతితుడైన భర్తను వ్యాకులతకు కారణమేమిటని అడిగింది. ''ఎక్కడ చూసినా ప్రతిదీ రూపాంతరం చెందుతున్న చిహ్నాలు కనిపిస్తున్నాయి. అది చూసి నాగుండె బరువెక్కింది. మనుషులు రోజులుగడిచే కొద్దీ ముసలివాళ్ళయిపోతున్నారు. రోగగ్రస్తులవుతున్నారు. చివరకు మరణిస్తున్నారు. జీవితం తాలూకు ఆనందోత్సాహాలను తొలగించడానికి ఇవి చాలు'' అని జవాబిచ్చాడు. దీన్నిగురించే బాగా తీవ్రంగా ఆలోచిస్తుండేవాడు. 29 ఏళ్ళ వయసులో నమ్మకస్తుడైన తన రథసారథి చెన్నుడిని తీసుకుని నిశ్శబ్దనిశీథిలో రహస్యంగా నిష్క్రమించాడు.

అలల్లా తేలియాడే జులపాల జుట్టును కత్తిరింపచేసుకున్నాడు. రాచరికపు ఠీవిని ఒలికించే దుస్తుల స్థానంలో సాధారణమైన మట్టిరంగు వస్త్రాలు ధరించాడు. రాకుమారుడు ఈ ప్రపంచాన్ని త్యజించాడని శుద్ధోదన రాజుకు తన సందేశం తెలపాలంటూ తన దుస్తులు చెన్నుడికిచ్చి వెనక్కి పంపాడు. చేత భిక్షాపాత్ర పట్టుకుని కొత్తదారులు వెతుక్కుంటూ ముందుకుసాగాడు. ఇద్దరు ప్రసిద్ధ వేదాంతగురువులు అలారకుడు(అలారకాకరు), ఉద్ధకుడు (రుద్రకుడు, ఉర్దీకరామపుత్రుడు, రుద్రాక రామపుత్రుడు)లను కలవడం తటస్థించింది. వారి పాదాల చెంత చేరి వారి 'ఆత్మ' సిద్ధాంతాలను శ్రద్ధగా ఆలకించాడు. కానీ తృప్తి కలగలేదు. పునర్జన్మ, కర్మసిద్ధాంతాలకు సంబంధించి కఠోరదీక్ష చేసాడు. వాటిలో అంతర్లీనంగా ఉన్న సత్యాన్ని కనుగొన్నాడు. 'కర్మసిద్ధాంతాన్ని ఖండించలేం'. 'పునర్జన్మ ఉంది కానీ ఆత్మ బదిలీ (ప్రసారం) కాదు' అని ప్రకటించాడు. దీనికన్నా మరో ఉత్తమమార్గం కోసం అన్వేషణ కొనసాగించాడు. ఉరువేల అరణ్యంలో ఐదుగురు భిక్షువులున్న స్థానానికి చేరుకున్నాడు. అక్కడ ప్రకృతి సిద్ధమైన వాంఛలను చంపడానికి ఆరేళ్ళపాటు తనను తాను చాల కఠినంగా శిక్షించుకున్నాడు.

అప్పటివరకు గౌతముడిని శిష్యుడిగా స్వీకరించిన భిక్షువులు, ఆయనను గురువుగా అంగీకరించారు. అయినా తృప్తిచెందక శరీరాన్ని కృశింపచేసి